# సుభాషిణి

*బాహ్యసౌందర్యం చూచి ప్రేమిం చడం, పైపై మెరుగులకు మోస పోవడం నాగరికుల లక్షణం. అంద మైన ఆడపిల్ల నవ్వితే చాలు, వలపుతో వెంటపడతారు కొందరు. 'ఇల్లాలు' కావడానికి యోగ్యత అందం ఒక్కటే కాదుగా?*

నల్లపెయింటు, టెర్లిన్ శ్లాకు, నిమ్మపండు రంగు నైలెక్సు శారీ, ఎర్రపట్టుజాకెట్టు వేసుకున్న వ్యక్తులు ఒకరి నొకరు చూసుకుంటున్నారు. చూసు కోవటం ఒకరు మేడమెట్లు ఎక్కుతూ, ఇంకొకరు మేడమెట్లు దిగుతూ.

చూసుకొని ఊరుకోకుండా టెర్లిన్, నైలెక్సులు 'ఓహో' అంటె 'ఓహో' అని మనసులోనే అనుకొన్నాయి, పైకి అనటానికి సభ్యత, సంస్కారం అడ్డువచ్చేయి కాబట్టి.

కలుసుకొన్న మెట్టునుండి మరో నాలుగుమెట్లు పైకి వెళ్లేక నైలెక్సు శారీ, ఇంకో నాలుగు మెట్లు కిందికి దిగిన టెర్లిన్ శ్లాకు మళ్లా చూసుకొన్నాయి, ఆ వేళకు ఆఖరిసారి అన్నట్టు.

ఆ చూపులలో ఆ రెండు, ఈ రెండు మొత్తం నాలుగు కళ్లనుండి కొన్ని వందల మెగావాట్ల కాంతి ప్రసారితమై మెట్లన్ని దేదీప్యమానంగా వెలిగాయి. దీనికంతకు కారణం ఆ వేళ లిఫ్టు పనిచెయ్యకపోవటం.

క్లబ్బుకుపోయిన టెర్లిన్ శ్లాకు, ఫిఫ్తుఫ్లోర్ పదిహేవ నెంబరు ఫ్లాటులోకి వెళ్లిన నైలెక్సులు వాళ్ల వాళ్ల మనసులు తడివిచూసుకొని అవి మెట్ల మీదనే వదిలిపెట్టినట్టుగా గుర్తుకు తెచ్చుకొన్నారు.

అది కలకత్తా మహానగరం. అంతరిక్షాన్ని అందు కొన్న బిల్డింగులు కొన్ని వందలు వేలు ఉంటాయి. అందులో మెహతా బిల్డింగ్సు ఒకటి. సదరన్ రెవిన్యూ ఓ న్యూయార్కు అనుకొంటె, మెహతా బిల్డింగ్సు ఐక్య రాజ్య సమితి కార్యాలయంలా ఉంటుంది. ఆబిల్డింగ్సులో లేని ప్రాంతంకాని, మాట్లాడని భాషకాని దేశంలో మిగిలి ఉండదు.

నార్తు కలకత్తాలో ఉన్నవాళ్లు నెలకోసారి అయినా విక్టోరియా మెమోరియల్ చూసి తృప్తిచెందుతూంటే సౌత్ కలకత్తాలో వాళ్ళు వారానికోసారైనా మెహతా బిల్డింగ్సులు చూసి ఆనందిస్తూంటారు. ఇది అతిశ యోక్తి కాదు. ఉత్ప్రేక్ష అంతకన్నా కాదు. అటువంటి మెహతా బిల్డింగ్సు నివాసులే మన టెర్లిన్, నైలెక్సులు. ఎవరు ఏ ఫ్లోరులో ఉంటున్నది ఇంకొకరికి తెలీదు.

మరునాటినుండి లిఫ్టు పనిచెయ్యటంతో, ఇద్దరికి అన్యాయమే జరిగింది. ఒకొర్ని ఒకరు కలుసుకోటానికి అవకాశం లేకుండాపోయింది. అయినా వాళ్లిద్దరి మన సులు మెట్లమీదనే వదిలిపెట్టేరని చెప్పేనుగా. ఆ రెండూ మాట్లాడుకొంటూనే ఉన్నాయి మూగ భాషలో. ఆ వేళ మెట్లమీద చూసుకోవటం తప్ప మళ్లా చూసుకొనే భాగ్యం కలగలేదు. ఇలాగ ఓ వారం రోజులు గడిచాయి. ఈ వారంలోను టెర్లిన్, నైలె క్సులు పడ్డ మూగబాధ, భరింపశక్యంకాని తపన వర్ణనాతీతాలు! అయినా వర్ణిస్తున్నా. ఒకరు నీటిలో పడ్డ ఎలక లాగ, ఇంకొకరునీటిలోంచి బయటపడ్డ చేప మాదిరి గిలగిలా కొట్టుకోసాగేరు!

టెర్లిన్ శ్లాకు జేబులో చైనీస్ పైలెట్ కథలు వ్రాస్తుంది. కథలేకాదు గేయాలుకూడా అల్లుతుంది. చైనీస్ పైలెట్ కథలు వ్రాసేముందు, టెర్లిన్ శ్లాకును ఓ నాలుగైదు రోజులు ఏకాంతంలో కూర్చో పెట్టి రోజుకి ఎలా లేదన్నా ఐదారు విల్సు పెట్టెలు కాల్పించేస్తుంది. అయితే కథలు బలే గమ్మత్తుగా వేడి వేడి ఉల్లి పకోడీల్లా ఉంటాయి. ఎక్కడో గంగా భాగీరథ సమానులు తప్ప, ఉల్లి పకోడీలంటే పరిగెత్తు కొని రానివారు ఇంతవరకూ లేరని, ఇకముందు ఉండరని చైనీస్ పైలెట్‌కు గట్టి నమ్మకం.

ఎవరైనా రచయిత కథవ్రాస్తే, మొదటి రెండు పేజీలు పాత్రల పరిచయంతోను, కథకి కావలసిన వాతావరణం సృష్టించడంలోను, వర్ణనలో తనకుండే ప్రావీణ్యం చూపించడంతోను సరిపోతుంది. మూడో పేజీలోనో లేక నాలుగో పేజీలోనో క్లయిమాక్సు తీసుకువచ్చి ఒక్కొక్కసారి ఆరో పేజీలో సుఖాంతం చేస్తే ఇంకొకసారి ఏడోపేజీలో దుఃఖాంతం చేస్తూం టాడు.

మన చైనీస్ పైలెట్ అలాగ కాదు. పాత్రల పరిచయం, వాటికి కావలసిన వాతావరణం, మొదటి పేరాలోనే చెప్పించేస్తుంది. ఇంక ఏ పేజీ కాపేజీలోనే క్లయిమాక్సు, సస్పెన్సులు లేవగొడుతుంది. చైనీస్ పైలెట్ కథలలో ముసలిపాత్రలు, నాయనమ్మపాత్రలు, కుక్కిమంచాలు పడక కుర్చీలు, మంటిగోడలు, పూరి గుడిసెలు, ఆడపిల్లల్ని కన్న తలిదండ్రుల బాధలు, చాలీచాలని జీతం తెచ్చుకుంటున్న యల్.డి.సీల పాట్లు మచ్చుకైనా ఉండవు.

చైనీస్ పైలెట్ గేయాలుకూడా వ్రాస్తుందని చెప్పేనుగా, గేయాలు వ్రాసేముందు టెర్లిన్‌ని లేక్సు వద్దకు కాని పార్కుకుగాని తీసుకొని పోతుంది. కారణం తన గేయాలు ఎక్కువగా ప్రకృతిమీద ఆధారపడి సహజంగా ఉండాలని. అందుకే చైనీస్ పైలెట్ గేయాలు సాల్టెడ్‌కేష్యూనట్సులా ఉంటాయి, ఎన్ని గేయాలు చదివినా ఇంకా నోరు ఊరుతూనే ఉంటుంది. అందరి కవుల సంగతి తెలీదుగాని, టెర్లిన్ శ్లాకుకు మనస్సు బాగాలేనప్పుడే, చైనీస్ పైలెట్ మంచి మంచి గేయాలు సృష్టింపచేస్తుంది. అంటే అవి మనకి ఫ్రైడ్‌కాష్యూనట్స్ అయితే టెర్లిన్ శ్లాకుకు ఏస్పిరో మాత్రలన్నమాట!

ఆ వేళ ఆదివారం. టెర్లిన్ శ్లాకును దేశప్రియా పార్కుకు లాక్కు వచ్చింది చైనీస్ పైలెట్. అయితే టెర్లిన్ శ్లాకు, చైనీస్ పైలెట్‌తో సహకరించలేదు. సహాయ నిరాకరణోద్యమమో, లేక సత్యాగ్రహమో ఏదో ఒకటి అనుకోండి టెర్లిన్ శ్లాకు ప్రారంభించింది. సరేలే నీ మూగబాధ నువ్వు పడు. నీ బాధలో నేను పాలుపంచుకోవటం లేదని చైనీస్ పైలెట్ జేబు ఎక్కిపోయింది.

కలకత్తాలో పార్కులు బలే గమ్మత్తుగా గర్భిణీ స్త్రీల మల్లే ఉంటాయి. సాయంత్రం నాలుగుగంటల సమయంలో పార్కు నిర్మానుష్యంగా ఉంటుంది. అయిదు ఆ ప్రాంతంలో అక్కడో జంట, ఇక్కడో జంట దూరదూరంగా కనపడతారు. ఆరుగంటలయ్యే సరికి 'కలకత్తా అంతా అక్కడే ఉందా?' అనిపిస్తుంది.

మన టెర్లిన్ శ్లాకు, ఓ వారం రోజులనుండి నైలెక్సు కనబడటంలేదని ఎక్కువగా మథనపడిపోయి మనస్సు చెడగొట్టుకొంటూంది. ఏకాంతంగా ఆలో చించుకోటానికి ఇప్పుడు ఒంటరితనం కావాలి. అందుకే పార్కులో పడమటి దిక్కుగా ఒక మూలగా ఏకాం తంలో కూర్చొంది టెర్లిన్ శ్లాకు. తీరుబడిగా కూర్చున్నాక అలా ప్రియాటాకీస్ వేపు కళ్లు కేంద్రీక రించి, డూప్లికేటు మనసును ఎక్కడో విశ్వంలోకి విసిరి, ఊహల అలలలోకి ఆలోచనల గేలంవేసి అంది అందనిదాని దేనికోసమో ఆత్రం చెందుతుంది టెర్లిన్ శ్లాకు.

బెంగాల్ బెగ్గర్ సొసైటీ అభ్యర్థి ఒకడు, ఆ ఏకాంత స్థలాన్ని కూడా విడిచిపెట్టకుండా అక్కడికి కూడా చేరి, టెర్లిన్ శ్లాకు ఇహలోకంలోనే ఉన్నా, లేనట్టు నిర్ధారణచేసుకొని అక్కడనుండి, అప్పుడేవచ్చి కూర్చోటానికి రుమాళ్ళు పరచుకొంటున్న కొత్త జంటను చేరుకున్నాడు.

సౌస్ పాపిడీ వాడి గంట టెర్లిన్ శ్లాకు ఆలోచన లను భంగ పర్చింది. 'ఏక్ ఆణాకా దేదో' అని హిందీ, తెలుగు, బెంగాలీ మిశ్రమంలో అడిగింది టెర్లిన్‌శ్లాకు. సౌన్‌పాపిడి తీసుకొని, వాడికి పైసలు లెక్కపెట్టి ఇస్తూంటె వెనక గాజుల చప్పుడు, వెనువెంటనే కిలకిలలు తన్నాకర్షించేయి. వెంటనే కూర్చున్న పోజు లోనే రౌండెబవుట్ టర్న్ చేశాడు టెర్లిన్‌శ్లాకులో ఉన్న శాస్త్రి.

ఆశ్చర్యం, ఆశ్చర్యంలోనుండి తేరుకునేలోపునే ఆనందం ఒక్కసారిగా కలిగేయి టెర్లిన్‌శ్లాకు శాస్త్రికి. కారణం, కొన్ని తక్కువ మీటర్లదూరంలో నైలెక్సు కనబడటం. కళ్లు నులుపుకొని మరీ చూసేడు. నిజంగా నైలెక్సే! నైలెక్సు ఈ సారి రంగు మార్చింది. ఈ రంగులో నైలెక్సు మరీ అందంగా ఉంది.

'చచ్చు సన్నాసీ, అందం ఏ రంగులోనైనా అందం

## గరిమెళ్ల వెంకట సీతారాం




గానే ఉంటుంది' అని గుసగుసలాడింది జెబులో చైనీస్ నైలెట్.

ఏమైనా సరే నైలెక్సు ఇవాళ మరీ అందంగా ఉంది. మీద స్వచ్ఛమైన నీలాకాశం, స్థిరత్వానికి మారు పేరుగా దూరాన నల్లని కొండల పూర్వరంగు, చుట్టూ ప్రశాంత వాతావరణంలో చిరుగాలుల విరవిహారం, కింద పచ్చని కాశ్మీర్ తివాసీలా మెరిసిపోతూ మెత్తగా ఉన్న లేచిగుర్ల పచ్చని గడ్డి — వీటి అన్నింటి అందాన్ని తగు పాళ్లల్లో సంగ్రహించి, రంగరించి తనో కొత్త అందాన్ని సృష్టించి చుట్టూ ప్రపంచానికి ప్రసారితం చేస్తోంది నైలెక్సు. ఇది టెర్లిన్ శ్యాకు శాస్త్రి భావన.


సాయంకాలం ఎర్ర కిరణాల కాంతులు నైలెక్సు మెడమీదపడి మెడను ట్రాన్స్పరెంటు చేస్తున్నాయి. మెడలో పెర్ల నెక్లేసు ఎర్ర కిరణాల కాంతులతో పోటీ పడుతూంది. పిల్లవాయువులు ముంగురులను ముందుకు నెట్టుకొస్తూంటే అవి ముందుకు పోలేక, వెనక ఉండలేక ముఖం మీద తారట్లాడుతున్నాయి. ఇవి వాస్తవంగా శాస్త్రి చూస్తున్న విషయాలు.

నైలెక్సు మహా ఠీవిగా కూర్చొంది. అసలు మనిషి లోనే ఉంది ఆ హుందాతనం. ఆ విషయం ఆ రోజు మెట్లమీద సమాగమంలోనే తను కనిపెట్టేశాడు. మామూలుకన్నా కొంచెం ఎక్కువ పొడుగ్గా ఉంటుంది. పొడుగుకి తగ్గట్టుగా అవయవాల సౌష్ఠవం, పొందికే. అసలు ఆ ముక్కొక్కటే చాలు. సంపెంగ మొగ్గ అని టైటిల్ తగిలించి, చైనీస్ నైలెట్ చేత ఓ ఖండ కావ్యం సృష్టింపజేసి పాఠకలోకాన్ని తన్మయులయేట్టు చెయ్యొచ్చు.


ఎంతోమంది రకరకాల కవులు తమ తమ నాయికలను రకరకాలుగా వర్ణిస్తూండడం, తను పుస్తకాల్లో చూస్తున్నాడు. ప్చ్! తనకేం నచ్చలేదు! అందానికి సరిఅయిన నిర్వచనం ఎవరూ ఇవ్వలేకపోతున్నారు. కొన్ని వర్ణనలు ఔట్ ఆఫ్ ది మార్కు. అయితే కొన్ని ఇన్ ది మార్కు అవుతున్నాయి. ఈ సారి కవిసమ్మేళనం కలకత్తాలో జరిపించి ఆంధ్రదేశం మారుమూలల నుండి కవులను రప్పించి, ఆ నాటి సమావేశానికి నైలెక్సు చేత చీఫ్ గెస్టుగా వేదిక అలంకరింపచేస్తే, మన కవులలో కొంత సంచలనం రేగడానికి అవకాశం

# నొప్పిని త్వరగా తొలగించడానికి మాత్రమే 'ఆస్ప్రో' మైక్రోఫైనెడ్ కాబడినది

క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది.



బిళ్ళలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది— అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలాసేపు ఆగాలి.



ఇది మైక్రోఫైనెడ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో' బిళ్ళలోను ఇంచు మించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

వీటి కోసం క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.

క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.




మోతాదు:
పెద్దవారికి:
రెండు బిళ్ళలు,
అవసరమైతే
మళ్ళ వేసుకోండి.
పిల్లలకు:
ఒక బిళ్ళ.
లేక డాక్టర్ సలహా
ప్రకారము
వేసుకొనవలెను.

## క్రొత్త మైక్రోఫైనెడ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

A.G. 22-68 TL

నికోలస్ తయారు


కొంటారులే. అందంగా ఉంది. పొడవుగా ఉంది. నమ్రమత సుస్మితం, దేవలోకం నుండి జారిపడిపోయిన దివ్య సుందరి, ఇంకా వివరాలలోకి పోతే మల్లెగుత్తిలాంటి ముఖం, సంపెంగమొగ్గలాంటి ముక్కు. . . ఇలా ఇంకేమైనా చెప్పుకోవచ్చు. అవన్నీ తనుచూస్తూనే ఉన్నాడు కదా. మళ్లా వాళ్ల మాటలకు ఆత్రత ఎందుకులే అనుకొన్నాడు శాస్త్రుల్లు.

నాలుగు వరసల కుర్చీలు తప్పించుకొని గోడవారగా విఘ్నేశ్వరుని దగ్గిరికి శాస్త్రి వెళ్లేడు నైలెక్సును క్లోజప్‌లో చూడడానికి. నైలెక్సు మాయమైంది. మెరుపులా అంతమందిలో ఒక్కసారి ఎలా మెరిసిపోయిందో మళ్లా అలానే అంత వేగంగాను మాయమైంది.

వరండాలో చూసేడు. లేదామె. ఎసోసియేషన్ ప్రాంగణం అంతా వెతికాడు. కనపడిన ముఖాలే మళ్లా కనబడుతున్నాయి. ఎందుకూ దేభ్యం మొఖాలు! మెరుపు ఒక్కసారి రెండు సెకెండ్లే మెరిసినా చీకటినంతా కబళించేస్తుంది!

శాస్త్రుల్లు రోడ్డుమీదికి వచ్చేడు. అవతల నైలెక్సు డబుల్‌డెక్కర్, బోర్డుచేస్తూండడం గమనించేడు. అదే బస్సు ఎక్కడానికి తను రోడ్ క్రాస్‌చేద్దామనుకొంటూంటె గ్రీన్‌లైట్ వెలగడం, తను చూస్తుండగానే ఆ డబుల్ డెక్కర్ నైలెక్సును మోసుకొంటూ అతివేగంగా దూసుకుపోవడం జరిగాయి.

కొన్ని కొన్ని సంఘటనలు మనకు తెలీకుండా, మనం ఊహించని విధంగా బలే గమ్మత్తుగా జరిగిపోతూ ఉంటాయి.

గత వారమంతా, ఎక్కడైనా ఒక రోజు కాకపోతే ఇంకోరోజైనా నైలెక్సు కనబడుతుందేమోనని బెర్లిన్ శాస్త్రి మహా తహతహ లాడిపోయేడు! ఒక రోజు కాదు కదా, ఒక అరసెకెండైనా ఎక్కడా కనపడకపోయేసరికి నిరాశచెంది దిగాలుపడిపోయేడు.

సరి, నిన్న ఆడిటోరియంలో అకస్మాత్తుగా కనబడింది నైలెక్సు. తీరా క్లోజప్‌లో చూద్దామనుకొంటూంటె అప్పటికప్పుడే మాయమైంది.

మళ్లా ఎన్నాళ్లకో దర్శనభాగ్యం అనుకొంటున్న సమయంలో, ఆ మరునాడే, తను రామకృష్ణా లంచ్ హోమ్‌లో భోంచేసి బయటికి వస్తూంటే, నైలెక్సు పేవ్‌మెంట్ మీద కదంబం కొంటూండగా చూశాడు. ఒక క్షణం ఆగేడు. డబ్బు లిచ్చేసి నైలెక్సు రెండు చేతులు మీదకెత్తి తలలో కదంబం గుచ్చుకొంటూంది. ఆ పోజ్‌లో నైలెక్సు ఎంత బాగుందంటే, బెర్లిన్ శాస్త్రుల్లే కాకుండా అప్పుడు పేవ్‌మెంట్‌మీద నడుస్తున్న మరి కొంతమంది కూడా ముందుకు వెళ్లిపోతున్నా వెనక్కి తిరిగి తిరిగి చూడటం మొదలెట్టేరు వెర్రిగా.

నిజంగా ఈ రోజు సుదినం అనుకొన్నాడు శాస్త్రి. ఎవరి నిమిత్తం మనం తపించుతూంటామో, ఎవరికోసం రాత్రింబవళ్ళు కలలుకంటూంటామో, వాళ్ళు, అనుకోకుండా కనబడితే, నిజంగా ఆ రోజు సుదినం కాకపోతె మరేమిటి?

మళ్లా ఒక్కరోజే వ్యవధి. ఆ మరునాడు తను ఎక్కబోతున్న బస్సులోనుండి నైలెక్సు దిగుతూంది. ఓ బెంగాలీ కాలేజీ గర్ల్ దూసుకుంటూ వచ్చి వాళ్లిద్దరి

మధ్యగ చేర్పు వెళ్ళేటట్టు, లేకపోతే ఇల్లా ఛో... కొంచెంకాకపోతే కొంచెమైనా స్పర్శన భాగ్యం కలిగి ఉండేది.

కనబడకపోతే ఏక్‌దమ్‌గా ఓ వారమంతా కనబడలేదు ఆ మధ్య. ఈ మధ్య ఎక్కడో అక్కడ, ఎంతో కొంత సేపు దర్శనం ఇస్తోంది నైలెక్సు. ఇది శుభసూచకమే. తెలుగు సినిమాకథలో మళ్లే మన హీరో శాస్త్రుల్లుకు అంతా ఫేవరబుల్‌గానే ఉంది ఇప్పటివరకు. ఈ మాత్రం చాలు ఆత్మబలం పెట్టించుపెయ్యటానికి అనుకొన్నాడు శాస్త్రుల్లు.

ఆ మరునాడు హేండి క్రాఫ్ట్స్ షాపులో నైలెక్సు ఏదో కొంటూండగా చూసి తనూ వెళ్ళేడు లోపలికి ఏదో కొనేవాడికి మళ్లే. కౌంటర్ మీద రెండు పేకట్లు ఉన్నాయి. నైలెక్సు డబ్బు చెల్లించి ఒక పేకట్ తీసుకొని వెళ్లిపోతూంటె, బహుశా రెండో పేకట్ మరిచిపోయి ఉంటుందని టెర్లిన్ శాస్త్రి గబగబా ఆ పేకెట్ తీసుకొని "ఏమండీ . . ఏమండీ . . మిమ్మల్నే!" అని పిలుచుకొంటూ షాపు మెట్లవరకు వచ్చేసరికి, నైలెక్సు వినిపించుకోకుండా వెళ్లిపోయింది. ఇంతలో ఓ స్టౌట్ సింధి ఆవిడ విసురుగా వచ్చి కోపంగా ఆ పేకెట్ తన చేతుల్లోంచి లాక్కొని కౌంటర్‌లో పేమెంటుచేస్తూండగా, శాస్త్రుల్లు మెల్లిగా షాపు నుండి జారుకొన్నాడు.

రెండు రోజుల తరవాత నైలెక్సుకు మరీ కొంచెం సన్నిహితంగా వచ్చేందుకు తోడ్పడుతూ మరో గమ్మత్తయిన సంఘటన జరిగింది.

రాష్ బిహారీ మార్క్ దగ్గిర నైలెక్సు, పట్టుపావడా రోడ్ క్రాస్ చేయబోతున్నారు. నైలెక్సు గబగబా దాటేసింది. కాని పట్టుపావడా దాటుతూండగా ఆరెంజ్ సిగ్నల్ కనబడటం, ఓ లెఫ్ట్‌హాండ్ డ్రైవ్ జీప్ ఒక్కసారిగా పట్టుపావడా మీదికి దూసుకునిరావటం, తను గబుక్కున వెళ్లి పట్టుపావడాను వెనక్కిలాగి రక్షించడం . . . ఇవన్నీ ఓ అరలిప్తలో జరిగిపోయాయి.

ఇంతకుముందే చెప్పేను గదా! మనకు రోజులు బాగున్నప్పుడు అన్నీ, తెలుగు సినిమా కథల్లో మాదిరే జరుగుతూంటాయని! లేకపోతే సరిగా పట్టుపావడా దాటుతూన్నప్పుడే ఆరెంజిలైటు వెలగటం, వెలగటమే తడువుగా ఒక్క నిమిషమైనా ఆగకుండా జీప్ దూసుకొని రావటం, అంత మంది జనం ఉంటుండగా, పట్టుపావడాని రక్షించే అవకాశం తనకే దక్కటం . . ఇవన్నీ సులభ సాధ్యాలా!

నైలెక్సు కళ్లతోనే అభివందనలు తెల్పింది. చాలు అనుకొన్నాడు శాస్త్రుల్లు. ఒక అడుగు ముందుకు వెళ్లే ననుకొన్నాడు.

అదే రోజు సాయంత్రం పట్టుపావడా వీధి గుమ్మంలో కనబడితే పనిమీద వెళ్లి నేస్తం కట్టేడు. "పాపా, పొద్దున్న అలా పరిగెట్టేవు కదా . . జీపుక్రింద పడిపోతే ఇంకేమైనా ఉందా?"

"అక్కతో వెళుతున్నా. అక్క దాటేసింది. నేను దాటుతూంటె ఆ జీపు మీదికి మళ్లేసింది. ఆ జీపు వాడికి కళ్లు కనపడవా?" ఇంక ఆ ఏక్సిడెంట్ గురించే సంభాషణ కొనసాగిస్తే పాప ఇంకేవేవో అడుగుతుంది. పోలీసువాళ్లు ఎందుకు ఊరుకొన్నారు? జీపు నెంబరు ... కోసం ... అనే ముఖ్యమైన ప్రశ్నలు. అందుచేత ప్రసంగం మార్చేడు శాస్త్రి.

"ఆవిడ మీ అక్కయ్యా?"

"అప్పుడు సెలవులకు వచ్చింది."

"ఎక్కడ చదువుతున్నారు?"

"శాంతి నికేతన్‌లో పెయింటింగ్ నేర్చుకొంటూంది."

'సుభాషిణి శాంతి నికేతన్‌లో పెయింటింగ్ నేర్చుకొంటూంది. పేరు సుభాషిణి కాబట్టే అటు వంటి సరియైన మంచి ఎన్నిక చేసింది. దేశంలో ఎన్ని వందల ఉమెన్స్ కాలేజీలు ఉన్నాయి! ఎందుకూ పనికిరావు? . . . ఒక్కటి అయినా, ఆడవాళ్లను సరి అయిన రస్తాలో పెట్టే మంచి ఎడ్యుకేషన్ ఇస్తున్నాయా, ఎక్కడైనా? . . . శాంతినికేతన్ ఒక్కటే చాలు దేశం పేరు నిలబెట్టడానికి! స్వర్గీయ రవీంద్రుడు చిరస్మరణీయుడు!' ఇవన్నీ టెర్లిన్ శాస్త్రి స్వగతంలో అనుకొంటూన్న మాటలు.

ఇంతలో మెర్క్యురీ లైటులా వెలిగిపోతూ, నైలాన్ ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లా రానే వచ్చింది నైలెక్సు. పాప సుభాషిణికి ఏదో చెప్పింది. ట్రిప్లికేట్స్‌ను మోస్తున్న తొమ్మిదవ మాసం గర్భిణీ స్త్రీ మళ్లే ఓ సింగిల్ డెక్కర్ ఆయాసపడిపోతూ, రొదచేసుకొంటూ అటు నుంచి వెళ్లబట్టి, పాప నైలెక్సుకు ఏం చెప్పిందో శాస్త్రికి వినబడలేదు. బహుశా తనే ఆ ఉదయం తనను రక్షించినట్టుగా చెప్పి ఉంటుంది. సుభాషిణి నమస్కారం పెట్టింది. ప్రతినమస్కారంచేస్తూనే పరవశం చెందిపోయేడు శాస్త్రుల్లు. తను ఇంకేదైనా మాట్లాడుదాం అనుకొంటూండగానే, పాప ఓ టాక్సీని ఆపు చెయ్యటం, వాళ్లిద్దరూ టాక్సీ ఎక్కి వెళ్లిపోవటం జరిగాయి.

నైలెక్సు తనకు నమస్కారం పెట్టింది. తన మీద నైలెక్సుకు సదభిప్రాయం ఉన్నట్టుగా తెలుసుకోవడానికి ఇంతకన్న ఇంకేం నిదర్శనం కావాలి? "స్లో ఎండ్ స్టెడి విన్స్ ది రేస్!" మనం తొందరపడిపోకూడదు అనుకొన్నాడు టెర్లిన్ శాస్త్రుల్లు.

వసంతంలో వర్షాల్లా, గత వారంలో అప్పుడప్పుడు కనబడిన నైలెక్సు మరి కనబడటం మానేసింది.

ఓనాడు సాయంత్రం శాస్త్రి స్నానంచేసి బట్టలు మార్చుకొంటూంటే తలుపు చప్పుడైంది. తలుపు తీశాడు.

"రఘువేంద్రం బాబుగారు మిమ్మల్ని ఓ సారి భోజనం అయేక కలియమన్నారు" అ వచ్చిన మనిషి చెప్పేడు.

"రఘువేంద్రం బాబుగారెవరు?"

"ఏడో నెంబరు తల్లాలో పదహేనో నెంబరులో ఉన్నారు."

"నేను వారికి తెలుసా?"

"ఏమో తెలీదండి."



ఆ దారిని బడి.... ఫోటో—శ్రీపాద వెంకన్న (ఖర్గపూర్)

"సరేలే వస్తానని చెప్పు!"

హోటల్లో భోజనం ముగించిన పిమ్మట, సరాసరి రాఘవేంద్రంగారిని కలిసేడు శాస్త్రి.

ఏకవచనంతోనే ఆహ్వానించేడు సదరు రాఘవేంద్రం గారు.

"రావోయ్ . . రా . . ఒకే బిల్డింగులో ఉంటూ కూడా, ఏదో పరాయివాళ్ల మాదిరి ఉంటున్నాం రెండేళ్లబట్టి . . అలా కూర్చో."

నాంది ప్రస్తావన లేని ఆధునిక నాటికలో మొదటి సీను సుభాషిణిలా ఉంది రాఘవేంద్రంగారి ఉపక్రమణ. టెర్లిన్ శాస్త్రి అయోమయ స్థితిలో పడ్డాడు. ఇక అట్టే సస్పెన్సులో పెట్టకుండా రాఘవేంద్రం గారు టీకా తాత్పర్యం మొదలుపెట్టారు.

"నీకు తెలీదులే."

బతుకు జీవుడా అనుకొన్నాడు టెర్లిన్ శాస్త్రుల్లు.

"నేను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీగా ఉంటున్న రోజుల్లో మీనాన్న బార్‌లో సీనియర్ లాయర్. అప్పటి పరిచయం మాది. కోర్టు అయిపోయాక రోజూ మా

